ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**


అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 210 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 10 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## జూబ్లీహిల్స్‌లో ముగిసిన
# ఉప ఎన్నిక ప్రచారం




**హైదరాబాద్, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారం ఆదివారం సాయంత్రం ముగిసింది. మరో రెండు రోజుల్లో పోలింగ్ జరగనుంది. 6 గంటల తర్వాత స్థానికేతరులు నియోజకవర్గం వదిలి వెళ్లాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. జూబ్లీహిల్స్ పరిధిలో వైన్స్, పబ్బులు మూసివేయాలని ఆదేశించింది. నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

**4,01,365 మంది ఓటర్లు...**

జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ మీడియా సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 4,01,365 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. రేపు రాత్రి ఈవీఎంలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ స్టేషన్లకు తరలిస్తామని ఆయన వెల్లడించారు. ఈసారి ఒక్కో పోలింగ్ స్టేషన్ లో 4 బ్యాలెట్ యూనిట్లు ఉ ంటాయి. 139 పోలింగ్ లొకేషన్స్‌లో 407 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశాం. మూడంచెల భద్రత ఉంటుంది. 2,060 మంది పోలింగ్ సిబ్బంది విధుల్లో ఉండనున్నారని ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు.

**పారా మిలిటరీ బలగాలు..**

"561 కంట్రోల్ యూనిట్లు, 595 వీవీ ప్యాట్స్, 2,394 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. పోలింగ్ స్టేషన్ల నుంచి వెబ్ కాస్టింగ్ లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. అన్ని పోలింగ్ స్టేషన్స్ వద్ద హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఓటర్ల క్యూ మెయింటెన్ చేయడానికి వాలంటీర్లు పని చేయనున్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద మొబైల్ డిపాజిట్

..మిగతా 2లో



## బీహార్‌లో ముగిసిన
# రెండో విడత ప్రచారం

**నవంబర్ 11న రెండో దశ పోలింగ్, 14న ఫలితాల వెల్లడి**

**తొలి దశలో విపక్షాలకు గట్టి షాక్ తగిలిందన్న ప్రధాని మోదీ**

**విపక్షాల 'జంగిల్ రాజ్' పాలనపై అమిత్ షా తీవ్ర విమర్శలు**

**ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు**

**రాహుల్ గాంధీ పర్యటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎద్దేవా**

**హైదరాబాద్, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)**

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. అధికార, విపక్షాల మధ్య మాటల తూటాలు పేలిన సుదీర్ఘ ప్రచారానికి శనివారంతో ముగింపు పలికారు. ఇప్పటికే నవంబర్ 6న జరిగిన తొలి దశ పోలింగ్‌లో రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో 65.08 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక నవంబర్ 11న 122 స్థానాలకు రెండో దశ పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉ న్నాయి. తొలి విడతలో 121 స్థానాలకు పోలింగ్ జరిగింది.రెండో విడత ప్రచారానికి

..మిగతా 2లో

# జపాన్‌లో భారీ భూకంపం

**సునామీ హెచ్చరికలు జారీ**

**జపాన్ ఈశాన్య తీరంలో 6.7 తీవ్రతతో భారీ భూకంపం**

**ఇవాతె రాష్ట్రానికి సునామీ హెచ్చరికలు జారీ**

**తాత్కాలికంగా నిలిచిపోయిన బుల్లెట్ రైలు సర్వీసులు**

**అణు విద్యుత్ కేంద్రానికి ఎలాంటి ప్రమాదం లేదని వెల్లడి**

**న్యూఢిల్లీ, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)**

జపాన్‌లో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. దేశ ఈశాన్య ప్రాంతంలోని పసిఫిక్ మహాసముద్రంలో రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూమి కంపించడంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ భూకంపం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, బుల్లెట్ రైలు సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5:03 గంటలకు సంరికు తీరానికి సమీపంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కారణంగా ఇవాతె రాష్ట్ర తీరాన్నిమీటరు ఎత్తు వరకు సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఒఫునాటోలో 10 సెంటీమీటర్ల

..మిగతా 2లో





## ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ
# పార్టీలకు మద్దతు ఇవ్వదు

**ఏ రాజకీయ పార్టీకి తాము మద్దతు ఇవ్వబోమన్న మోహన్ భగవత్**

**రామ మందిరానికి కాంగ్రెస్ మద్దతిచ్చినా అండగా నిలిచేవాళ్లమని వెల్లడి**

**కాషాయం మాకు గురువు లాంటిది, అందుకే ఆ జెండాను ఎగరేస్తాం అని వివరణ**

**విమర్శలను పట్టించుకోం.. అవే మాకు మరింత ప్రచారం కల్పిస్తాయి అని వ్యాఖ్యలు**

**బెంగళూరు, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఏ ఒక్క వ్యక్తికి గానీ, రాజకీయ పార్టీకి గానీ మద్దతు ఇవ్వదని, కేవలం దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే విధానాలకు మాత్రమే కట్టుబడి ఉంటుందని ఆ సంస్థ సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా బెంగళూరులో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన ప్రసంగ కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రశ్నకు భగవత్ బదులిస్తూ, "మేము ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వం. ఎన్నికల రాజకీయాల్లో పాల్గొనబోము. సమాజాన్ని ఏకం చేసే పనిలో సంఘ్ నిమగ్నమై ఉంది. కానీ రాజకీయాలు స్వభావరీత్యా

..మిగతా 2లో

# కేటీఆర్ జాతకంలో అధికార యోగం లేదు

## రాసిపెట్టుకోండి.. 2034 వరకూ మాదే అధికారం

**చంద్రబాబు, వైఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం**

**కేటీఆర్ దశ బాగా లేదు...**

**కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం లేదని ఎద్దేవా**

**పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని విమర్శలు**

**మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మా రంగాలను వారు ఎంతో ప్రోత్సహించారని చెప్పారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

"జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారింది. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి పునాది వేసిన ఐటీ రంగం నగర అభివృద్ధికి కీలకంగా మారింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయి. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయి. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు నగరంలో ఏర్పాటయ్యాయి. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం ఇక్కడికే వచ్చాయి. ప్రపంచాన్నే శాసించే సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయి. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే అందుకు గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలే కారణం. అభివృద్ధి మాత్రమే కాదు.. సంక్షేమంలోనూ వారు తమదైన ముద్ర వేశారు. 2004-2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వాలు

..మిగతా 2లో

# కేటీఆర్ జాతకంలో అధికార యోగం లేదు

మొదటి పేజీ తరువాయి...

కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉంటూ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశాయి.

**అన్ని రంగాల్లోనూ కేసీఆర్ ప్రభుత్వం విఫలం..**

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 4 కోట్ల మంది ప్రజలకు ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారు. వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారు. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా? కాళేశ్వరం లేకుండానే మా ప్రభుత్వం అత్యధికంగా వరి పంటను ఉత్పత్తి చేసింది. గత పాలకులు ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులన్నీ పెండింగులోనే పెట్టారు. ఎలాంటి ప్రయోజనం లేని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం మాత్రమే కేసీఆర్ పూర్తిచేశారు.

కేటీఆర్ అరెస్టకు గవర్నర్ అనుమతివ్వలేదు

కేటీఆర్ జీవితంలోనే అధికారం అనే రేఖ లేదు. కుమారుడి విషయంలో కేసీఆర్ ధ్రుతరాష్ట్రుడిలా మారారు. కేటీఆర్ దశే బాగాలేకపోతే కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ఏం లాభం? కేటీఆర్ ఎన్నికల ప్రచారం పుష్ప సినిమాలో శ్రీలీల ఐటమ్‌సాంగ్‌ను గుర్తుకు తెస్తోంది. 3 నెలలు అవుతున్నా కేటీఆర్ అరెస్టకు గవర్నర్ అనుమతి ఇవ్వలేదు. కేసీఆర్ పెట్టిన ఏ పథకాన్ని కూడా నేను రద్దు చేయలేదు. వాటిని కొనసాగిస్తూ అదనంగా అనేక కొత్తపథకాలు తీసుకొచ్చాను. ఎస్సీ వర్గీకరణపై ఎవరూ చేయని సాహసం చేశాను. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపాను. దేశంలో ఎవరూ చేయని కులగణనను రాష్ట్రంలో చేసి చూపించాను. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించాను. మహిళలకు ఉచిత ప్రయాణం సహా అనేక ఎన్నికల హామీలు నెరవేర్చాను.

భాజపాకు డిపాజిట్ వస్తే దేశం మొత్తం గెలిచినట్లే

రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు గుజరాత్ తరలి వెళ్లేందుకు భాజపా నేతలు కృషి చేస్తున్నారు. సెమీ కండక్టర్ల కంపెనీ ఆ రాష్ట్రానికి తరలించేందుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి యత్నిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాది ఫెవికాల్ బంధం. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించాం. ఇప్పటి వరకు విచారణ ఎందుకు ప్రారంభించలేదు? జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డిపాజిట్ తెచ్చుకుంటే భాజపా దేశం మొత్తం గెలిచినట్లే. మరో 8 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. నేను చెప్పేది రాసి పెట్టుకోండి.. 2034 జూన్ వరకూ కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది"అని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మా రంగాలను వారు ఎంతో ప్రోత్సహించారని చెప్పారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

"జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారింది. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి పునాది వేసిన ఐటీ రంగం నగర అభివృద్ధికి కీలకంగా మారింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయి. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయి. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు నగరంలో ఏర్పాటయ్యాయి. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం ఇక్కడికే వచ్చాయి. ప్రపంచాన్నే శాసించే సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయి. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే అందుకు గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలే కారణం. అభివృద్ధి మాత్రమే కాదు.. సంక్షేమంలోనూ వారు తమదైన ముద్ర వేశారు. 2004-2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉంటూ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశాయి. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 4 కోట్ల మంది ప్రజలకు ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారు. వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారు. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా? కాళేశ్వరం లేకుండానే మా ప్రభుత్వం అత్యధికంగా వరి పంటను ఉత్పత్తి చేసింది. గత పాలకులు ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులన్నీ పెండింగులోనే పెట్టారు. ఎలాంటి ప్రయోజనం లేని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం మాత్రమే కేసీఆర్ పూర్తిచేశారు.

## ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ పార్టీలకు మద్దతు ఇవ్వదు

మొదటి పేజీ తరువాయి...

విభజనకారిగా ఉంటాయి" అని వివరించారు. దేశానికి మేలు చేసే విధానాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, తమ ప్రభావాన్ని ఉపయోగించి సరైన విధానాలకు అండగా నిలుస్తామని తెలిపారు.

"ఉదాహరణకు, అయోధ్యలో రామ మందిరం కావాలని మేము కోరుకున్నాం. ఆ లక్ష్యం కోసం నిలబడిన వారికి మా వలంటీర్లు మద్దతు ఇచ్చారు. ఆ సమయంలో బీజేపీ ఆ ఉద్యమంలో ఉంది కాబట్టి వారికి మద్దతిచ్చాం. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రామమందిర ఉద్యమానికి మద్దతు ఇచ్చి ఉంటే, మా కార్యకర్తలు ఆ పార్టీతోనే నిలబడేవారు" అని ఆయన తేల్చిచెప్పారు.

"మాకు ఏ పార్టీ సొంతం కాదు, అలాగని ఏ పార్టీ పరాయిదీ కాదు. ఎందుకంటే అవన్నీ భారతీయ పార్టీలే. మేము 'రాష్ట్ర నీతి'కి మద్దతిస్తాం, 'రాజనీతి'కి కాదు. ఈ దేశం ఏ దిశలో పయనించాలనే దానిపై మాకు ఒక దార్శనికత ఉంది. ఆ దిశగా ఎవరు పనిచేసినా వారికి మా మద్దతు ఉంటుంది" అని భగవత్ పేర్కొన్నారు.

**జెండా వివాదంపై స్పష్టత**

జాతీయ జెండాకు బదులుగా ఆర్ఎస్ఎస్ ఎందుకు కాషాయ జెండా (భగవా ధ్వజ్)ను ఉపయోగిస్తుందన్న ప్రశ్నకు ఆయన వివరణ ఇచ్చారు. "సంఘ్ 1925లో ప్రారంభమైంది. మాకు ఒక గురువు అవసరం. కానీ వ్యక్తిని గురువుగా స్వీకరిస్తే, వారికి పరిమిత ఆయుష్షు ఉంటుంది. అందుకే శాశ్వతంగా ఉండే మన సంస్కృతికి, హిందూత్వానికి ప్రతీకగా కాషాయ జెండాను గురువుగా స్వీకరించాం" అని తెలిపారు. జాతీయ జెండాను 1937లో ఖరారు చేశారని, దాని రూపకల్పన జరిగినప్పటి నుంచి తాము త్రివర్ణ పతాకాన్ని గౌరవిస్తూనే ఉన్నామని అన్నారు. "ప్రైవేట్ సంస్థలు జాతీయ జెండాను ఎగురవేయవచ్చని కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత, జనవరి 26, ఆగస్టు 15న అన్ని శాఖలలో జెండా వందనం చేస్తున్నాం. కమ్యూనిస్ట్ పార్టీకి ఎర్ర జెండా, కాంగ్రెస్‌కు వారి జెండా ఉన్నట్లే, మాకు కాషాయ జెండా ఉంది. ఇందులో వివాదం ఏమీ లేదు" అని స్పష్టం చేశారు. మీడియా విమర్శలపై స్పందిస్తూ, "ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు. కొందరి పని సంఘ్ గురించి సందేహాలు రేకెత్తించడమే. వారి విమర్శల వల్లే మాకు మరింత ఆదరణ పెరుగుతోంది. నిజం తెలిసినా కొందరు విమర్శిస్తూనే ఉంటారు. మేము వాటిని పట్టించుకోకుండా దేశం కోసం మా పని మేము చేసుకుంటూ పోతాం" అని మోహన్ భగవత్ అన్నారు.

## జపాన్‌లో భారీ భూకంపం

మొదటి పేజీ తరువాయి...

ఎత్తున, మియాకోలో ఓ మోస్తరు అలలు తీరాన్ని తాకినట్లు అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన తొహోకు షింకన్‌సెన్ బుల్లెట్ రైలు సర్వీసులను కొద్దిసేపటికే పునరుద్ధరించినట్లు ఆపరేటర్ జేఆర్ ఈస్ట్ ప్రకటించింది. ఈ ఘటనపై జపాన్ ప్రధాని సనాయె తకైచి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "సునామీ హెచ్చరిక జారీ చేయబడింది, కాబట్టి దయచేసి వెంటనే తీరం నుంచి దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి. ఊహించిన దాని కంటే పెద్ద సునామీ రావచ్చు, కాబట్టి తదుపరి సమాచారం కోసం అప్రమత్తంగా ఉండండి. భూకంపం తర్వాత కూడా ప్రకంపనలు వచ్చే అవకాశం ఉంది" అని ఆమె ప్రజలను హెచ్చరించారు. మియాగి రాష్ట్రంలోని ఒనగావా అణు విద్యుత్ కేంద్రంలో ఎలాంటి నష్టం నమోదు కాలేదని, ప్లాంట్‌కు ఎటువంటి ప్రమాదం లేదని తొహోకు ఎలక్ట్రిక్ పవర్ సంస్థ స్పష్టం చేసింది.




## జూబ్లీహిల్స్‌లో ముగిసిన ఉప ఎన్నిక ప్రచారం

మొదటి పేజీ తరువాయి...

కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. అక్కడ పారామిలిటరీ బలగాలు బందోబస్తులో ఉంటాయి. డ్రోన్ల ద్వారా మానిటరింగ్ చేస్తాం. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఓటర్లకు డబ్బులు పంపే అంశంపై ఆర్‌బీఐతో మీటింగ్ పెట్టాం. ఆర్‌బీఐ మానిటరింగ్ ఉంటుంది. ఇప్పటినుంచి 11 సాయంత్రం వరకు వైన్ షాప్‌లు క్లోజ్ ఉంటాయి. ఓటర్లందరూ ముందుకు వచ్చి ఓటు వినియోగించుకోవాలి" అని ఆర్వీ కర్ణన్ తెలిపారు.

**226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు..**

హైదరాబాద్ జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. 65 లొకేషన్స్ లో 226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద పారా మిలిటరీ బలగాలు ఉంటాయి. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసుల బందోబస్తు ఉంటుంది. ఎన్నికల ఉల్లంఘన కేసులు 27 నమోదయ్యాయి. ఇప్పటివరకు 3 కోట్ల 60 లక్షల నగదు పట్టుకున్నాం. ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాం. ఇప్పటివరకు ఎలాంటి లా అండ్ ఆర్డర్ ఘటనలు జరగలేదు. 230 రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ చేశాం. 1,761 లోకల్ పోలీసులు బందోబస్తులో ఉంటారు. 8 కంపెనీల జ×ాఖీ బలగాలు బందోబస్తులో ఉంటాయి

కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జరుగుతున్న ఈ ఉపఎన్నిక కోసం ప్రధాన పార్టీలు సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేశాయి. ప్రత్యేకించి అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ ఉపఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారాన్ని హోరెత్తించాయి. మరోవైపు బీజేపీ సైతం గెలుపు కోసం తీవ్రంగా శ్రమించింది. అయితే విజయం ఎవరిని వరిస్తుందో, ప్రజానాడి ఏమిటో ఎవరికీ అంతుచిక్కడం లేదు.

సుమారు 4 లక్షల ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో తమ మనోగతాన్ని వెల్లడించేందుకు ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే ఆ పార్టీ ప్రజాపాలనకు లేదా బీఆర్ఎస్‌ను ప్రజలు మళ్లీ ఆదరిస్తే ఆ పార్టీ చెబుతున్న ప్రజావ్యతిరేకతకు ఈ ఉపఎన్నిక ఫలితం రెఫరెండం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి మూడు విడతల్లో ఏకంగా ఆరు రోజులపాటు నియోజకవర్గమంతా చుట్టేయడం ఈ ఉపఎన్నిక తీవ్రతకు అద్దంపడుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మంత్రులకు సైతం డివిజన్లవారీగా ప్రచార బాధ్యతలు అప్పగించడం, ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నేతలంతా ఇంటింటి ప్రచారంలో తలమునకలవడం చూస్తే ఈ గెలుపును కాంగ్రెస్ ఎంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందో తెలుస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు.



## అంబేద్కర్ ఆలోచన విధానాలను కొనసాగిస్తాం
### సంజీవ్ చౌహాన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) ఆగస్టు 09 ( ప్రభాత ఉదయం ) :- అంబేద్కర్ ఆలోచన విధానాలను కొనసాగిస్తామని తెలంగాణ లంబాడ హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకులు సంజీవ్ చౌహాన్ అన్నారు. ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 239 వ నిత్య పూలమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర లంబాడా హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకులు సంజీవ్ చౌహాన్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంజీవ్ చౌహాన్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం పెంపొందించటానికి ఎంతో కృషి చేసారన్నారు. బాబాసాహెబ్ అంబెద్కర్. అంబెద్కర్ గారు ఒక వర్గం కోసం ఆలోచించలేదు, భారతదేశం లో ఉన్న సబండ వర్గాలకోసం ఆలోచించిన వ్యక్తి అంబెద్కర్ అని కొనియాడారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాల్లో కెల్లా అత్యంత ఉన్నత చదువులు చదివిన మేధావిగా కీర్తి గడిచారని అన్నారు. అంబెద్కర్ కు 18 డిగ్రీలు ఉన్నాయి, అంతటి మహోన్నతమైన వ్యక్తి మనకి దార్శనికుడిగా యువత ఎంచుకోవాలని సూచించారు. ఆయన రచనలు చదివి జ్ఞానవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఆయన జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచి సామాజికంగా, ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. అంబెద్కర్ కోసం చేసే ప్రతి కార్యక్రమం లో మా సహాయ సహకారాలు అందిస్తాం అని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల దాసు అంబేద్కర్ యువజన సంఘం, బచ్చు నగేష్ అధ్యక్షుడు ఆర్య వైశ్య సంఘం, డా. ఆర్ పుర్షోత్తం నాయక్ అధ్యక్షుడు, జిఓఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ కె.నర్సింగ్ రావు, కె సత్యం, ముధావత్, వీరూ నాయక్, ఎం రాజేష్ కుమార్, నరేష్ ముధిరాజ్, మహేందర్ ముధిరాజ్, కడప రవి, సి సుధాకర్, బి సురేష్ గౌడ్, జి అంజయ్య, ఎస్ కృష్ణం రాజు, సి వంశీ, సి ఆనంద్, సి నిఖిల్, పి శ్రీనాథ్, ఎం వినయ్ కుమార్, ఆర్ హరి, సి ప్రణయ్, సి ముఖేష్, జె అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో ముగిసిన రెండో విడత ప్రచారం

మొదటి పేజీ తరువాయి...

చివరి రోజైన ఆదివారం రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా విపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విపక్షాల 'జంగిల్ రాజ్' పాలనను గుర్తుచేస్తూ, దేశంలోకి చొరబాటుదారులను ఏరివేస్తామని హామీ ఇచ్చారు. తొలి దశ పోలింగ్‌లోనే ప్రజలు విపక్ష 'ఇండియా' కూటమికి 65 వోల్టుల షాక్ ఇచ్చారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బీహార్‌లో ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి తాను మళ్లీ వస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మరోవైపు, ఎన్డీఏ కూటమి విజయంపై చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొట్టిపారేశారు. వారి వాదనల్లో ఎలాంటి పస లేదని తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా, ఓటర్ల జాబితాలో అవకతవకలకు ఎన్నికల కమిషన్ సహకరిస్తోందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఇది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

ఇక, బిహార్‌లో ప్రచారం ముగిసిన మరుసటి రోజే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీజేపీ పాలిత రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో పర్యటించడం విమర్శలకు దారితీసింది. బిహార్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ విషయంపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ 'పిక్నిక్'లో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. కీలకమైన సమయంలో బిహార్‌కు దూరంగా ఉండటమంటే విపక్షాలు ఓటమిని అంగీకరించినట్లేనని ఆయన విమర్శించారు.

## నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మాజీ సర్పంచ్ వట్టెల మల్లేష్ యాదవ్


మహేశ్వరం, నవంబర్ 9, (ప్రభాత ఉదయం) జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, మన్ సాన్ పల్లి మాజీ సర్పంచ్ వట్టెల మల్లేష్ యాదవ్ లు అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా 282వ బూత్ లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు నియోజకవర్గం ప్రజలు బ్రహ్మరతం పడుతున్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తథ్యమని వారు అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి నవీన్ యాదవ్ తోనే సాధ్యమని వారు



పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో దశలవారీగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం శివగంగ దేవాలయం చైర్మన్ అల్లె కుమార్, సీనియర్ నాయకులు మంత్రి బాల్ రాజ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొల్లు కుమార్ యాదవ్, నాయకులు లోకేష్ రెడ్డి, ఎర్ర నవీన్, దాసు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నం తినాలనుకునే మధుమేహ వ్యాధి గ్రస్తులకు శుభవార్త

రాజేంద్రనగర్, నవంబరు 9 (ప్రభాత ఉదయం): తక్కువ గ్లిజమిక్ ఇండెక్స్, ఎక్కువ జింక్ శాతం కలిగిన డీఆర్ఆర్ ధాన్ 48 రకం బియ్యాన్ని మరో రెండు నెలల్లో రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) ఆవరణలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి విక్రయిం చనున్నారు. ఇదే జరిగితే మధుమేహంతో బాధపడుతున్న వాకి శుభవార్త అన్నట్లే. తక్కువ గ్లిజమిక్ ఇండెక్స్ ఉన్న బియ్యం తో తయారు చేసే ఆహారం తీసుకున్నట్లయే మధుమేహం తో బాధపడుతున్న వారికి కాస్త ఉపశమనం దొరుకుతుంది. మధుమేహం ఉన్న వారికి అన్నం తినాలన్నా కోరిక ఉన్న కాస్త ఇబ్బందిగానే ఉంటుంది. అయితే తక్కువ గ్లిజమిక్ ఇండెక్స్, ఎక్కువ జింక్ కలిగిన బియ్యంతో తయారు చేసిన అహారాన్ని తీసుకోవడం వల్ల షుగర్ వ్యాధిగ్రస్థులకు అంత నష్టం ఏమి ఉండదు అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ రకానికి చెందిన డీఆర్అర్ ధాన్ 48 రకాన్ని త్వరలోనే ఐఐఅర్ఆర్ కౌంటర్ లో విక్రయించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల ఆ సంస్థ లో జరిగిన ఓ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం వెల్లడించారు. ఐఐఆర్అర్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి బియ్యం ను విక్రయిస్తే రాజేంద్రనగర్ పరిసర ప్రాంత ప్రజలకు మేలు జరిగినట్లే. ప్రస్తుతం గ్లైమినా 'పేరుతో ఆన్ లైన్ ద్వారా ఈ రకం బియ్యాన్ని విక్రయిస్తున్నప్పటికి చాలా మందికి ఆ వెబ్ సైట్ గురించి తెలియక డీఆర్అర్ ధాన్ 48 రకం బియ్యాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు.



రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్




డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం

# మున్నూరు కాపుల ఐక్యతకు పాటుపడుదాం







సీనియర్ జర్నలిస్ట్ చుక్క సుదర్శన్ రెడ్డిని సన్మానం



పటేల్ గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అమెరికా కన్వీనర్ సంఘుని రజనీకాంత్,

## కార్తీక వనభోజనాల్లో కాపు సంఘం ప్రతినిధులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 9(ప్రభాత ఉదయం) ఐక్యతను, సాన్నిహిత్యాన్ని పెంపొందించేందుకు వన భోజన వేదికలు దోహదపడతాయని , మున్నూరు కాపు సంఘం ప్రజాపత్రినిధులు, నాయకులు అన్నారు. కార్తీకమాసం పురస్కరించుకుని మున్నూరు కాపు సంఘం గద్వాల వారి ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల పట్టణంలోని మున్నూరుకాపు వసతీగృహం నందు వనభోజన మహొత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో అభిషేకాలు నిర్వహించిననంతరం ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో వనభోజనాల్లో పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆహ్లాదంగా గడిపారు. ఒకరికొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్తీక మాస వనబోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పటేల్ గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అమెరికా కన్వీనర్ సంఘుని రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజీవ్ రెడ్డి, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఎంసీ నల్లారెడ్డి, శేషంపల్లి నర్సింహులు, మున్నూరు కాపు పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర హై కోర్టు ఏజీపీ ఆనంద్ రెడ్డి, సంఘం జిల్లా నాయకులు హాజరై మాట్లాడారు. మున్నూరు కాపులు సంఘటితంగా ఉంటారని ఎవరికి ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాలలో మున్నూరు కాపులు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయపరంగా అగ్రగామిగా ఉంటున్నారని, ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో రాణించి మున్నూరు కాపుల ఐక్యతను చాటాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతిసారి నిర్వహిస్తూ అందరం ఒక దగ్గరికి వచ్చి కలుసుకునే విధంగా చేసిన మున్నూరు కాపు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకటుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత శ్రీనివాస్ రెడ్డి, భరత్ సింహ్మారెడ్డి,నక్కశేఖర్‌రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, పెద్దొడ్డి నారాయణ, బాలు, శ్రీనివాస్ రెడ్డి వీరారెడ్డి, శేషంపల్లి విజయ్, కొత్త గణేష్, అనిల్, రాఘవేంద్ర, ఆనంద్ రెడ్డి, వెంకటేష్, సుదర్శన్,మధు, పవన్, శ్రీనివాస్, భాస్కర్, యువత పాల్గొన్నారు.







## డాక్టర్ బాలకృష్ణ దంపతులను ఆశీర్వదించిన నాయకులు

కొత్తకోట, నవంబర్ 9(ప్రభాత ఉదయం) గద్వాల్ బీజేపీ నాయకుడు బల్గేర శివారెడ్డి కుమారుడు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ లక్ష్మీ ప్రియాంక రిసెప్షన్ ఎస్ వి ఈవెంట్ కన్వెన్షన్ హాల్ గద్వాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో రామకృష్ణా పురం మాజీ సర్పంచ్ భీం రెడ్డి, కొత్తకోట మాజీ వైస్ ఎంపీపీ రాములు లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లి కుమారుడు మేనమామ మహబూబ్ నగర్ మాజీ డిసిసిబి చైర్మన్ గట్టు తిమ్మప్ప ఆహ్వానితులకు స్వాగతం పలికారు. గౌతమ్ రెడ్డి ప్రీతి నూతన జంటను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి కొత్తకోట పట్టణంలో జరిగిన మురళీధర్ రెడ్డి,సరిత కుమారుడు గౌతమ్ రెడ్డి , ప్రీతి వివాహం ఎటీఆర్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి , వీ వేమారెడ్డి ,ఎం బాల్ రెడ్డి ,వి భాను ప్రకాష్ రెడ్డి, కొండారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రఘురాం రెడ్డి హాజరై నూతన వధూవరులను దంపతులను ఆశీర్వదించారు.



మంత్రి సీతక్కతో కలసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో చివరి రోజు బోరబండలో సందడి

### మంత్రి సీతక్క తో కలసి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 09(ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో చివరి రోజు . కాంగ్రెస్ పార్టీ ప్రచార యుద్ధంలో భాగంగా నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ లో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజేత అవుతారని. ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలను సమీకరించి ప్రచారం గవించారు.పార్టీ ఆదేశానుసారం గత 20 రోజులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బోరబండ ప్రాంతాన్ని తన సొంత నియోజకవర్గంలా భావించి, ప్రతిరోజూ ప్రజలతో మమేకమవుతూ ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం నిరంతరం కృషి చేశారు. పగలు రాత్రి తేడా లేకుండా ప్రజల మధ్య తిరిగి, పార్టీ బూత్ స్థాయిలో సన్నద్ధతను సమీక్షించి నాయకులకు దిశానిర్దేశం చేశారు.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.గత 20 రోజులుగా బోరాబండ ప్రజలు నన్ను సొంత బిడ్డల చూసుకున్నారని, నేను ఏ ఇంటికి వెళ్లిన నన్ను ఆప్యాయంగా పలకరించారని, మన బోరాబండ లో నవీన్ అన్న కి అత్యధిక మెజారిటీ అందిస్తే మీ తరపున నేను కొట్లాడుతానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఎల్‌ఎచ్పిఎస్ నాయకులు

## జాటోత్ ఠాను నాయక్ విగ్రహ ఏర్పాటు చేయాలి

### జిల్లా కేంద్రంలో విగ్రహ ఏర్పాటు కై పాలకుర్తి ఎమ్మెల్యే కు మెమోరాండం ఇచ్చిన ఎల్‌ఎచ్పిఎస్, నంగారా భేరి నాయకులు

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 09 (ప్రభాత ఉదయం) : తెలంగాణ సాయుధ పోరాట అగ్ని శిఖరం జాటోత్ ఠాను నాయక్ విగ్రహ ఏర్పాటుకై పాలకుర్తి ఎమ్మెల్యే కు మెమోరాండం ఇచ్చిన ఎల్‌ఎచ్పిఎస్, నంగారాభేరి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేందర్ పవార్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, జాతీయ ఉపాధ్యక్షుడు కొర్ర పాండు నాయక్, జిల్లా నాయకులు జంపన్నలు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో ఉన్న ఆమె స్వగృహంలో కలసి ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ పవార్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, నిరుపేద ప్రజల బానిస సంకెళ్ళ విముక్తి కోసం నిజాం సర్కార్, రజాకార్లతో ఎదురొడ్డి తన, తమ కుటుంబం అందరి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా, ఆయుధం చేతపట్టి – సాయుధ పోరాటం చేసిన గిరిజన జాతి ఉద్యమ సింహం, జనగామ జిల్లావాసి జాటోత్ ఠాను నాయక్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. జనగామ జిల్లా కేంద్రం లో సుందరికరణలో భాగంగా ఇటీవల పెంబర్తి నుండి జనగామ జిల్లా కేంద్రంలోకి ప్రవేశించే స్వాగత మార్గం, బైపాస్ వద్ద ఇప్పటికే ఏర్పాటు చేసిన మహనీయులు పోరాట యోధులు చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పక్కన, బతుకమ్మ కుంట ట్యాంక్ బండ్ పై జాటోత్ ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయించా లని తద్వారా లంబాడి జాతి పోరాట స్ఫూర్తిని, ఆత్మ గౌరవాన్ని కాపాడాలని మనవి చేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీ రెడ్డిని కోరినట్లు వారు తెలిపారు.




ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులు

## ప్లాస్టిక్ మానవ జాతి మనుగడకు ప్రమాదం

### కళాశాల సిడిసి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు

### పచ్చని చెట్లు ప్రగతికి ప్రతీక

### జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 09(ప్రభాత ఉదయం): మానవజాతి మనుగడకు పెనుముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని యశ్వంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో నడుస్తున్న ప్రత్యేక ఎన్ఎస్ఎస్ క్యాంపు ఆరవ రోజుకు చేరిన సందర్భంగా ఆదివారం ఎన్ఎస్ఎస్ క్యాంపు ను కళాశాల సిడిసి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు సందర్శించారు.ఈ సందర్భంగా గట్టు వెంకటేశ్వర్లు వాలంటీర్లతో మాట్లాడుతూ వారు చేసిన సేవలను కొనియాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో అనర్థాలను తెలిపి, వాటి వాడకం వలన ఆరోగ్యానికి ప్రమాదకరమని, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసిన వినియోగం తగ్గుతలేదని ప్రజలలో ప్లాస్టిక్ వాడకం పైన అవగాహన పెంచి, తగ్గించే బాధ్యత వాలంటర్ల పై ఉందని అన్నారు. పోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్ ఆధ్వర్యంలో స్కూల్ ఆవరణలో వాలంటీర్స్ తో కలిసి మొక్కలు నాటారు. వాలంటీర్స్ తో మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని, పర్యవరణాన్ని పరిరక్షించడం కోసం ప్రతి ఒక్కరూ ఒక్కో చెట్టును నాటి పర్యవరణ పరిరక్షణ కోసం పాటు పడాలని, మన పరిసరాలను మనమే కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



## తహసిల్దార్, విలేకరిపై దాడిపై ఖండన

### ప్రభుత్వ భూములలో కబ్జాలు తొలగిస్తే దాడులా...?

### ప్రభుత్వ భూములలో ఎర్రజెండాలు పాతుతాం : సిపిఎం పార్టీ

పటాన్ చెరు, నవంబర్ 9 (ప్రభాత ఉదయం): అమీన్ పూర్ మండల తహశీల్దార్, పత్రికా విలేఖరిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతుతామని సిపిఎం నాయకులు నాయిని నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బీరంగూడలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ,అమీన్పూర్ లో కోట్ల విలువైన ప్రభుత్వ భూములు పార్కులు చెరువులు కుంటలు పెద్ద ఎత్తున కబ్జాలకు గురౌవుతున్నాయని ఆరోపించారు. కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను భవిష్యత్ తరాల కోసం కాపాడాలని, కబ్జాదారులపై కేసులు పెట్టాలని సిపిఎం పార్టీ అనేకసార్లు తహసిల్దార్ కి విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ భూములలో జరుగుతున్న నిర్మాణాలను తొలగించడానికి వెళ్లిన తాహసిల్దార్ పై, కవరేజ్ కోసం వెళ్ళిన విలేకరిపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ భూములలో వేసిన ఫెన్సింగ్ ను కూడా తొలగిస్తున్నారని, కబ్జాలు చేసిన వారిని, తాహసిల్దార్ పై విలేఖరి పై దాడి చేసిన కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట పాండురంగారెడ్డి జార్జ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.




ఫోర్ట్ వ్యూ కాలనీ

## గుజరాత్‌లో టెర్రరిస్టు మూలాలు ఉన్న ముగ్గురు అరెస్ట్

### అందులో ఒకరు రాజేంద్రనగర్ ఫోర్ట్ వ్యూ కాలనీ కి చెందిన వారు కావడుతో ఉలిక్కిపడ్డ ఫోర్ట్ వ్యూ కాలనీ పరిసర ప్రాంతాలు

బుద్వేల్, నవంబరు 9 (ప్రభాత ఉదయం): గుజరాత్ టెర్రరిస్ట్ స్క్వాడ్ అరెస్ట్ చేసిన ముగ్గురు ఉగ్రవాదులలో ఒకరు రాజేంద్రనగర్ సర్కిల్ ఫోర్డ్ వ్యూ కాలనీ లో నివాసం ఉంటున్న సయ్యద్ అహ్మద్ మోహియుద్దీన్ (35) కూడా ఉండటంతో ఫోర్ట్ వ్యూ కాలనీతో పాటు పరిసర కాలనీల ప్రజలు ఉలిక్కిపడ్డారు. మన మధ్యలో ఇంత కాలం ఓ టెర్రరిస్టు నివాసం ఉంటున్నారా%ా% అని చర్చించుకుంటున్నారు. సయ్యద్ అహ్మద్ మోహియుద్దీన్ ఉప్పర్ పల్లి ఫోర్ట్ వ్యూ కాలనీ రోడ్డు నెం బరు 9లో గల ఆషాద్ మంజిల్ మొదటి అంతస్తు లో నివాసం ఉండేవారని, అతను వృత్తిరీత్యా డాక్టర్ అని తెలుస్తుంది. సయ్యద్ అహ్మద్ మోహియుద్దీన్ తో పాటు మరో ఇద్దరిని శనివారం గుజరాత్ లో గుజరాత్ టెర్రరిస్ట్ స్క్వాడ్ అరెస్టు చేసినట్లు తెలుస్తుంది. ఆ తర్వాత రాజేంద్రనగర్ సర్కిల్ ఫోర్ట్ వ్యూ కాలనీలో కూడా సోదాలు జరిపినట్లు సమాచారం. అయితే ఈ విషయమై స్థానిక పోలీసులు తమకు ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారు.

## నేడు, రేపు కాటేదాన్‌లో సీఐటీయు రంగారెడ్డి జిల్లా 4వ మహా సభలు



జె రుద్ర కుమార్

బుద్వేల్, నవంబరు 9 (ప్రభాత ఉదయం) : ఈ నెల 10,11వ తేదీలలో రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ లో గల సీఐటీయు కార్యాలయంలో సీఐటీయు రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలను నిర్వహించనున్నారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్మికుల పక్షాన నిలబడి పోరాడే సీఐటీయు కు రంగారెడ్డి జిల్లాలో మంచి పట్టుంది. భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ట్రాన్స్ ఫోర్ట్ కార్మికులు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులతో సీఐటీయు కు రంగారెడ్డి జిల్లా, ముఖ్యంగా రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్, సాతంరాయి, గగన్ పహాడ్ లో మంచి సభ్యత్వం ఉంది. వీరందరి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు రంగారెడ్డి జిల్లా సీఐటీయు 4వ మహసభలను నిర్వహించడానికి సీఐటీయు రంగారెడ్డి జిల్లా ఉ పాధ్యక్షులుగా ఉన్న జె రుద్రకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సభలకు సంఘ0 రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రానున్నారు. మహ సభలకు గైడ్గా రంగారెడ్డి జిల్లా నుంచి భూపాల్ రానున్నట్లు తెలిసింది.

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి: నీలం మధు

**నవీన్ యాదవ్‌కు ప్రజల నుంచి అపూర్వ మద్దతు**

**రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు.**

**బీసీ బిడ్డ గెలుపు తథ్యం.**

**ప్రచారం చివరి రోజు షేక్ పేట్ డివిజన్ లో మంత్రి వివేక్ తో కలిసి విస్తృత ప్రచారం**



పటాన్ చెరు,నవంబర్ 9 (ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారానికి చివరి రోజైన ఆదివారం షేక్ పేట్ పరిధిలోని పలు వార్డులు, కుమ్మరి బస్తీ, మున్నూరుకాపు సంఘం, గంగపుత్ర సంఘంతో పాటు పలు ప్రాంతాలలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పార్టీ ఇంచార్జ్‌లతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప పోరులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అన్నివర్గాల నుంచి అపూర్వ మద్దతు ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో 14000 కి పైగా నూతన రేషన్ కార్డు లను అందించడంతో పాటు 8000 మందికి పైగా లబ్ధి దారులను ఆయా రేషన్ కార్డు లలో చేర్చడం జరిగిందన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని నీలం మధు విమర్శించారు. ఉచిత బస్ పథకం ద్వారా జూబ్లిహిల్స్ లో పది లక్షల మందికి పైగా లబ్ధి పొంది సుమారుగా రూ.130 కోట్లను అదా చేసుకోవడం జరిగిందన్నారు.గృహ లక్ష్మీ పథకం ద్వారా 25,925 కుటుంబాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు 19,658 కుటుంబాలకు రూ. 500 వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని వెల్లడించారు. దానికి తోడు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ మాత్రం నిత్యం బస్తీ ప్రజలకు అందుబాటులో ఉండే బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించిదన్నారు. నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా ప్రజలు నవీన్ యాదవ్ కు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమైందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..




# నగరంలో శ్రీ టి ఎం టి 10కే రన్

**మానసిక ఆరోగ్య అవగాహన, బాలల సంక్షేమంపై దృష్టి**

హైదరాబాద్, నవంబర్ 9 (ప్రభాత ఉదయం) శ్రీ టి ఎం టి ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో 10కే రన్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం నందు మైండ్ ఓవర్ మైల్స్ అనే స్ఫూర్తిదాయకమైన థీమ్‌తో మానసిక ఆరోగ్యం, బాలల సంక్షేమంపై అవగాహన పెంచడానికి వందలాది మంది పాల్గొన్నారు, ఫిట్‌నెస్ ఔత్సాహికులు , సామాజిక కార్యకర్తలను ఈ కార్యక్రమం ఒకచోట చేర్చింది. సంస్థ కిమ్స్ హాస్పిటల్స్ ను వైద్య భాగస్వామిగా చేర్చుకుని నిర్వహించిన ఈ రన్, శారీరక ఆరోగ్యం అనేది భావోద్వేగ , మానసిక బలానికి మార్గమని నొక్కి చెప్పింది.ఈ కార్యక్రమానికి కిమ్స్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి. భాస్కర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మల్లా రెడ్డి విశ్వవిద్యాపీట్ వైస్-చైర్మన్ డా. సిహెచ్. ప్రీతి రెడ్డి యువతలో స్ఫూర్తి నింపడానికి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# మిని టిప్పర్ ఢీ కొని ఓ బాలుడు మృతి

బుద్వేల్, నవంబరు 9 (ప్రభాత ఉదయం) : ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో నడుచుకుంటు వెళుతున్న ఓ బాలునిపై నుంచి మిని టిప్పర్ దసుకెళ్లడంతో ఆ బాలుడు అక్కడిక్కడే మరణించాడు. వివారలు ఈ విదంగా ఉన్నాయి.. శాస్త్రీపురం కాలనీ కి చెందిన సయ్యద్ జుబేరుద్దీన్ కుమారుడు సయ్యద్ రేయానుద్దీన్ (8) ఆదివారం మద్యాహ్నం 5 :30 గం టల సమయంలో తమ కాలనీలో రోడ్డుపై నడుచుకుంటు వెళుతున్నాడు. అదే సమయంలో అటుగా వచ్చిన ఏపీ02ఎక్స్ 2337 నెంబర్ మిని డీసీఎం వ్యాన్ మూల మలుపు వద్ద ఆ బాలుణ్జీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సయ్యద్ రేయానుద్దీన్ అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


సయ్యద్ రేయానుద్దీన్

# భార్యపై అనుమానంతో బ్యాట్‌తో కొట్టి హత్య చేసిన భర్త



పటాన్ చెరు, నవంబర్ 9 (ప్రభాత ఉదయం) అనుమానం పెనుభూతం అయ్యింది.ఆ అనుమానం చివరకు హత్యకు దారితీసింది. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఎస్ఆర్ కాలనీ లో ఈ ఘటన చోటు చేసుకుంది. భార్య కృష్ణ వేణిని బ్యాట్ తో కొట్టిన హత్య చేసిన వెంకట బ్రహ్మం అమీన్ పూర్ కేఎస్ఆర్ కాలనీలో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. వెంకట బ్రహ్మం కు భార్య కృష్ణవేణి పై అక్రమ సంబంధం ఉందనే అనుమానం ఉంది. ఆదివారం ఉదయం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో భర్త వెంకట బ్రహ్మం బ్యాట్ తో కొట్టి హత్య చేసాడు. భార్య కృష్ణవేణి కోహీర్ డీసీసీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాకు చెందిన వీరికి ఇద్దరు పిల్లలు.సంఘటనా స్థలానికి చేరుకున్న అమీన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# క్రీడల్లో యువత రాణించాలి

**సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

పటాన్ చెరు, నవంబర్ 9(ప్రభాత ఉదయం): యువత క్రీడారంగంలో రాణించాలని, క్రీడాకారులకు పోటీతత్వం ఉంటేనే మంచి ఫలితాలు వస్తాయని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసారు. ఈసందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు. క్రీడల ద్వారా దేహ దారుఢ్యం, ఆరోగ్యం, క్రమశిక్షణ, పెరుగుతాయని అన్నారు. యువత క్రీడలను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని, ట్రస్ట్ తరపున క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కుంటి మల్లేష్, బాబు యాదవ్, మురళి యాదవ్, అరవింద్ రెడ్డి, ప్రభాకర్ చారి, ఆగం యాదవ్, నవీన్ యాదవ్,క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



# గార్మీ ఉత్సవాల్లో పాల్గొన్న యువనేత వి.ప్రవీణ్ రెడ్డి

**దర్గాలో మైనార్టీలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు**

పటాన్ చెరు,నవంబర్ 9 (ప్రభాత ఉదయం) గౌస్ ఈ ఆజామ్ గార్మి సందల్ షరీఫ్ ఉత్సవాలను బొల్లారం లో ఆదివారంనాడు ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హజ్రత్ గౌస్ ఈ ఆజాద్ దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో యువనేత వి ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అల్లా దయ అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు వెంకటయ్య, నాని, శ్రీనివాస్, విశ్వనాథ్, మైనార్టీ సోదరులు షరీఫ్, గౌస్, అఫ్రోజ్, అన్వార్, ఫాజిల్, అబ్దుల్, అతిక్, షేఫీ, కరీం, పాషా తదితరులు ,పలువురు మహిళలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ దంపతులు

# కార్పొరేటర్ సంగీత నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, నవంబర్ 9(ప్రభాత ఉదయం) అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్ర సంగీత గౌరీ శంకర్ నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కార్పోరేటర్ సంగీత గౌరీ శంకర్, బిజెపి కార్యదర్శి మొంద్ర కొమరయ్య లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ , మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి , రాజేందర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, సీనియర్ జర్నలిస్ట్ మేడం మధు ,టిడిపి రాష్ట్ర నాయకులు రామేశ్వరరావు , బిజెపి సీనియర్ నాయకులు కాడెం సుధాకర్,టిఆర్ఎస్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి ,అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సులిగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాలు కల్పనలో తన వంతు కృషి చేస్తా: రాజ్ జితేంద్రనాథ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) నవంబర్ 09 (ప్రభాత ఉదయం): ఆదివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం సాయి సూర్య ఎంక్లేవ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ను మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ స్థానిక కాలనీ వాసులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి సూర్య ఎంక్లేవ్ కొత్తగా ఏర్పాటు చేయబడిన సిసి రోడ్డు కాలనీ ప్రజల సౌకర్యార్థం పనులు చేపట్టి పూర్తి చేశామని అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో దాదాపు కోటి రూపాయల వ్యయంతో రోడ్డు మరమ్మతులు పూర్తి చేశామని చెప్పారు. దాదాపు 30లక్షల వ్యయం తో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి రోడ్డు ను ప్రారంభించామన్నారు. అదే విధంగా మిగిలిన సీసీ రోడ్డు పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, సర్వేశ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, స్వామి, వెంకటేష్ గౌడ్, కాలనీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి , భాస్కర్ రెడ్డి , వినయ్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సురేందర్, ఫణీంద్ర, ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


స్టాండర్డ్ ఎ-1 రాకర్స్, సాయి వైష్ణవి ప్యాక్, ప్యాకేజింగ్ సిస్టం ప్రారంభోత్సవానికిఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఆహ్వాన అందజేస్తున్న రాజు నాయక్

# నేడే గ్రాండ్ స్టాండర్డ్ ఎ-1 రాకర్స్, సాయి వైష్ణవి ప్యాక్, ప్యాకేజింగ్ సిస్టం ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం ) ఆగస్టు 09 ( ప్రభాత ఉదయం ) :- కీసర మండల పరిధిలోని బోగారం గ్రామంలోని రాయిరావుపేటలో సోమవారం గ్రాండ్ ఓపెనింగ్ శర్మనికి రావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసం వద్ద ఓపెనింగ్ శర్మని ఆహ్వాన పత్రికను రాజు నాయక్ అందించారు. స్టాండర్డ్ ఎ-1 రాకర్స్, సాయి వైష్ణవి ప్యాక్, ప్యాకేజింగ్ సిస్టం ఉంటుందని అన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ రాయిరావుపేట బోగారంలో ప్రారంభ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంటి కృష్ణ , నత్తి లచ్చయ్య , రఘు, రాజు, శేఖర్ నాయక్, రాజేష్, సాయి తదితరులు ఉన్నారు .

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608